ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 02 జూన్, 2024 | పేజీలు : 04

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ఘనపసముద్రం చెరువు కట్టపై ఉన్న శ్రీ దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు నిర్వహించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల ఆల్ ఫ్యాషన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రాజ మౌళిఉమారాణి

తరువాయి 3లో

# చెలరేగుతున్న ఇసుక మాఫియా

### వన్య ప్రాణి సంరక్షణ జొన్ లో అర్ధరాత్రి ఇసుక లారీలు తిరుగుతున్నా పట్టించుకోని అటవీ శాఖ

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** 5వ షెడ్యూల్ ప్రాంతం లో అక్రమంగా చెలరేగుతున్న ఇసుక మాఫియా ను నియంత్రించాలిని తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా॥ మైపతి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ అత్యవసర సమావేశం అధ్యక్షులు కొరగట్ల, లక్ష్మన్ రావు అద్యక్షతన జరిగింది. ఈ సమావేశం కి ముఖ్య అతిథిగా తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా॥ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో నీ గోదావరి నది పరివాహక ప్రాంతం లో 5వ షెడ్యూల్ నిబంధనలు అతిక్రమించి ఇసుఖ మాపియ రాజ్యం ఎలుతున్నాధి అని ఇష్టం వచ్చిన రీతిలో వేల కొలది లారీలు కోట్ల రూపాయల విలువ చేసే ఇసుక నీ రాత్రి రాత్రి దండుకొని పోతున్నవి అని అన్నారు. రెవెన్యూ పట్టలకు అనుమతి ఇచి ఇసుక క్వారీ లకు అనుమతి ఇచ్చాం అంటున్న ప్రభుత్వం గోదావరి నది వాగుల లో రెవెన్యూ పట్టాలు ఎలా ఇస్తారో సమాధానం చెప్పాలి అన్నారు. ఇదే విధానం కొనసాగితే ఇంకో 10 సంవత్సరాల లో గోదావరి నది భూగర్భ జలం తగ్గి నది ఎండిపోవడం ఖాయం అన్నారు. అప్పుడు దాని ప్రభావం పర్యవరం పై పడి ఆదివాసి తెగల జీవనమే ప్రమాదం లో పడుతుంది అన్నారు. ఇసుక లారీల అధిక స్పీడ్ వలన అనేక మంది ఆదివాసీల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి అని జంతువుల కంటే హీనంగా లారిక కింద పడి చనిపోతున్నారని అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న పర్యవేక్షణ లేదు అని అన్నారు. 60 కిమి లినిటేషన్ విధానం ప్రవేశ పెట్టాలని మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని ఆ విధంగా పోలిష్ శాఖ చర్యలు తీసుకోవాలి అన్నారు. ఇదంతా ఏటూరు నాగారం, కిన్నెర సాని అవయరణ్యం అని ఇక్కడ అర్ధ రాత్రి సమయం లో ఇసుక లారి లకు అనుమతి ఉండదు కానీ అటవీ శాఖ చెక్ పోస్ట్ లు పెట్టీ ఎం చేస్తూన్నదని అన్నారు. ఇసుక అక్రమ రవాణా లో మీ వాట ఎంత నో సమాధానం చెప్పాలి అన్నారు. రాత్రి 9 తరువాత వన్య



ప్రాణి జోన్ లో భారీ వాహనాల నిలిపి వెత నిబంధనలు తెలియవ అని ప్రశ్నించారు. గోదావరి నది లో అక్రమ పట్టాల పేరిట అనుమతులు ఇచ్చిన రెవెన్యూ, జియాలజీ, పర్యావరణ శాఖ,ఐటిడిఎ, అధికారులను వన్య ప్రాణి జోన్ లో అనుమతులు ఇచ్చిన అటవీ శాఖ అధికారులను న్యాయస్థానాలకు ఈడుస్తాం అని హెచ్చరించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ఆదివాసీల పై దోపిడీ ఆగటం లేదు ఆదివాసీలు తమ భూభాగం రక్షణకు వనరుల రక్షణకు పోరాటాలకు సిద్ధం అవ్వాలని పిలునిచారు. ఈ సమావేశం లో ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్నిబెల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

---

### జూలై 1 నుండి

# అమలు కానున్న నూతన చట్టాలు

### ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాల గురించి ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని నూతన చట్టాల అవగాహన గురించి అధికారులకు సిబ్బందికి విడతల వారిగా శిక్షణ తరగతులకు ప్రత్యేక తరగతులకు జిల్లా జడ్జ్ రాధాకృష్ణ చవాన్ హజరైనారు. జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులు హాజరైన జిల్లా పోలీసు అధికారులు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ జూలై 1వ తేది నుండి దేశ వ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై 1వ తేది నుండి కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాల గురించి ప్రతి ఒక్క అధికారి సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికి విడతల వారీగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా ఆదినియం 2023 వీటిపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై అవగహాన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాద్యం అవుతుందన ఎస్పీ వివరించారు. అనంతరం జిల్లా జడ్జీ రాధాకృష్ణ చవాన్ మాట్లాడుతూ మారిన సెక్షన్స్ ,చాప్టర్లను ప్రతి ఒక్కరికి క్షుప్తంఆ వివరిస్తూ గత సెక్షన్లతో పొల్చినప్పుడే తొందరగా అవగతం అవుతాయన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విదానాలు విచారణ పద్దతుల్లో మార్పు వస్తుందని ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కొరు కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెఛ్ ఓలు ఎస్ఐలు స్టేషన్ రైటర్స్ ఎస్బి ఇన్స్పెక్టర్స్, మల్లేష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, లాలూ నాయక్, నవీన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




---

### చెరువుల మరమ్మతు పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలంలోని చిన్నకోడెపాక గ్రామంలోని పెద్ద చెరువు మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు, గుత్తేదారుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో కలిసి చిన్నకోడెపాక పెద్ద చెరువు మరమ్మత్తు పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, గతంలో కురిసిన భారీ వర్షాలకు చెరువు కట్ట రెండు చోట్ల గండ్లు పడిన విషయం తెలిసిందేనని అన్నాను. సీఏం, ఇరిగేషన్ మంత్రితో పెద్ద చెరువు కు మరమ్మత్తు పనుల కొరకు రూ.3.63 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ పనులు గత కొన్ని రోజుల కిందటే ప్రారంభం అయ్యాయని, వాటిని త్వరగా పూర్తి వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతాంగానికి నీటిని అందించాలని కోరారు. రైతులు ధైర్యంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ రైతుల ప్రభుత్వమని, ఇచ్చిన మాట ప్రకారం వచ్చే ఆగష్టు 15కల్లా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ గ్రామ ముఖ్య నాయకులు ఉన్నారు.

# కొరవడిన ఫుడ్ సేఫ్టీ ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య రక్షణ ను సీరియస్ గా తీసుకుంది. ఇందులో భాగంగా ఇటీవల కాలంలో ఆహార పదార్థాల తయారీ విక్రయాల్లో నాణ్యత పాటించని హోటల్ నిర్వాహకుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలమేరకు హోటళ్లలోఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపడుతూ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న హోటల్ యజమాన్యాలపై చర్య తీసుకోవడంతోపాటు కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా హోటల్స్ పై ఫుడ్ సేఫ్టీ అధికా రులు ఆకస్మిక తనిఖీలు కొనసాగుతుంటే భూపాలపల్లి పట్టణంలో మాత్రం ఎలాంటి తనిఖీలు జరగడం లేదు. దీంతో భూపాలపల్లికి ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా.. లేరా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.



**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం**

భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతంలో పట్టణంలో హోటల్స్, చిరుతిండ్లకు సంబంధించిన అనేక రకాల స్టాల్స్ ఇబ్బడి ముబ్బడిగా నడుస్తున్నాయి. అయితే వాటిలో చాలావరకు ఆహార నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయనే ఆరోపణలున్నాయి. హోటల్ నిర్వాహ కులు కుల్లిపోయిన కూరగాయలు, మాంసం, గడువు తీరిన ఆహార పదార్థాలతో వంటకాలను తయారుచేసి విక్రయిస్తూ ప్రజా ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లు తెలుస్తోంది. భూపాలపల్లి జిల్లా లో ఇప్పటివరకు పర్మినెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారి లేకపోవడం జిల్లా ఏర్పాటు నుండి ఇంచార్జి అధికారిని నియమించడం జరుగుతుంది. కలెక్టర్ కార్యాలయంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఎప్పుడు చూసినా తాళం వేసే ఉంటుంది. భూపాలపల్లిలోని హోటల్స్ నిర్వాహకులంతా నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పరిశుభ్రమైన ఆహారాన్ని అందిస్తున్నారా.. అందువల్లే తనిఖీలు జరగడం లేదా అని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు నిద్రమత్తు వీడి భూపాలపల్లి లో కూడా ఆకస్మిక తనిఖీలు జరిపి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న హోటల్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా రౌతు రమేష్ ఎన్నిక

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా రౌతు రమేష్ నాలుగవ సారి ఎన్నికయ్యారు. హన్మకొండ జిల్లా హసన్ పర్తికి చెందిన రౌతు రమేష్ హైదరాబాద్‌లో జరిగిన డిబిఎఫ్ నాల్గవ మహసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మహాసభలో రష్ట నూతన కమిటిని ఎన్నుకోగా డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా రౌతు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా చుంచు రాజేందర్, రాష్ట్ర కమిటి సభ్యులుగా బొంగ్ర సంపూర్ణ, మేకల అనిత, బిక్షపతి, కొమ్ముల కర్ణాకర్, సురేష్, విజయలను ఎన్నుకున్నారు. జూన్ నెల 3 నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బడి బాట కార్యక్రమంలో డిబిఎఫ్ భాగస్వామ్యం అవుతుందని, నెల రోజుల పాటు డిబిఎఫ్ విద్యా చైతన్య ఉద్యమాన్ని చేపడుతామని తెలిపారు. కాగా భారత రాజ్యాంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని డిబిఎఫ్ మహాసభలో తీర్మాణించినట్లు తెలిపారు



## వ్యాపారులు పోలీసులకు సహకరించాలి



**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అన్ని వ్యాపార సముదాయాల వారు పోలీసులతో సహకరించాలని శనివారం వ్యాపారస్తులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఐ మహేందర్ అన్నారు. ఆయన వ్యాపారులతో మాట్లాడుతూ వ్యాపారస్తులు నిబంధనలకు కట్టుబడి ఉండాలని వ్యాపార సముదాయాల ముందు వాహనాలను నిలపకుండా కస్టమర్లతో పార్కింగ్ చోటులో వాహనాలు పార్కు చేసి షాప్‌లోకి రావాలని దారిలో అడ్డంగా వాహనాలు పెట్టకుండా చూడాలని, అదేవిధంగా గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను వ్యాపారస్తులు వినియోగించుకోవాలని వ్యాపార సముదాయలలో ఎలాంటి చోరీలు అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే సిసి కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తించే అవకాశం ఉందని, అలాగే వ్యాపారస్తులు ప్రభుత్వ ఆదేశాలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సతీష్, పురుషోత్తం, పూర్ణచందర్, కృష్ణమూర్తి, నగేష్, పాల్గొన్నారు.

## విద్యుత్‌కు అంతరాయం కల్గకుండా సిబ్బంది సేవలు



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** మండలంలోని పస్రా గ్రామంలో గ్రామ ప్రజలు భానుడి భగభగలతో అల్లాడిపోతూ ప్రజలు ఏసిలకు, కూలర్లకు అంకితమవుతున్నారు. గ్రామ ప్రజలు రేయనక, పగలనక ఇంట్లోనే ఉండడం వలన కరెంట్ వినియోగం ఎక్కువ అవడం వలన గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడ్ పడడం వలన గ్రామంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లలు వేడెక్కి అనేకంగా ఫీజులు పోవడం జరుగుతుందని దండు రామచందర్ అన్నారు.

అయినా మా సిబ్బంది మేము కరెంట్‌కు ఎలాంటి అంతరాయం రాకుండా రేయి పగలు అనే తేడా లేకుండా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కరెంట్ ఉత్పత్తి ఆగకుండా తగు చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. కరెంట్‌కు అంతరాయం రాకుండా చేస్తున్న గ్రామ కరెంట్ సిబ్బందికి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే కెఆర్ నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దిష్టి బొమ్మ దహనం చేయడం సరైన పద్ధతి కాదని వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్‌మెంటు ఛైర్మన్, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందిపాక భాస్కర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్‌లో విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వేరో మిత్రులు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దిష్టి బొమ్మ దహనం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అందెశ్రీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి, అందెశ్రీ గొప్పతనాన్ని కేసీఆర్ వారి జ్ఞానానికి అడ్డుకట్ట వేస్తూ ఆయన గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేయలేదు. అందెశ్రీకి జాతీయ స్థాయిలో గుర్తింపు రావాలని వారి లాంటి మేధావులు ఇంకా బయటకు రావాలని రాష్ట్రానికి వారి లాంటి జ్ఞానవంతుల సలహాలు సూచనలు ఈ రాష్ట్రానికి అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి అందశ్రీని ప్రపంచానికి పరిచయం చేయడం చాలా ఆనందించదగ్గ విషయమన్నారు. కేసీఆర్ అందెశ్రీ మాదిగకు పేరు రావడం ఇష్టం లేక ఈ విషయమై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో మాట్లాడించడం సరైన పద్ధతి కాదు కేసీఆర్ ఆడిందే ఆటలో మేధావి అయిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆలోచించాలని హితవు పలికారు. స్వేరో మిత్రులారా ఆలోచన చేయండి ఇలాంటి నాయకులు మనకు కావాలి.. రావాలి కేసీఆర్ ఆటలో మనం దళితులం అన్ని రకాలుగా మోసపోయాం. స్వేరో మిత్రులారా మీరు అల్లర్లు చేయవద్దు అందెశ్రీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారిని ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు ఎర్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## నేలకూలిన వందేళ్ల నాటి వేప వృక్షం

### తృటిలో తప్పిన ప్రాణాపాయం

### పోలీసుల తీరుకు ప్రజల అభినందనలు

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పణికరలో శనివారం ఉదయం నెక్కొండ నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి గ్రామ బస్టాండ్‌లో ఒక్కసారిగా నేలకూలిన వంద సంవత్సరాల నాటి వేప వృక్షం. ఆ సమయంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు బాటసారులకు తప్పిన పెను ప్రమాదం వంద సంవత్సరాల నాటి వేపచెట్టు రోడ్డుపై అడ్డంగా పడడంతో నెక్కొండ నర్సంపేట తొర్రూర్, సుమారు వంద గ్రామాలకు రాకపోకలు నిత్యం జరిగే దారి ఒక్కసారిగా మూసుకుపోవడంతో ప్రయాణికులు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో విషయం తెలుసుకున్న నెక్కొండ ఎస్ఐ మహేందర్ తన సిబ్బందితో వెంటనే గ్రామానికి చేరుకొని కూలిన వేప చెట్టును అరగంటలో తొలడించడంతో ప్రజలు ప్రయాణికులు వాహనదారులు ఊపిరి పీల్చుకొని రహదారిని ఉపయోగించుకున్నారు. పలు వర్గాల ప్రజలు వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు, ఎస్ఐ మహేందర్‌ను పోలీసుల స్పందనకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సోమ్లనాయక్, రాకేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి




**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** గోవిందరావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాలాధారణ భక్తులు ఇరుముడులు కట్టుకున్నారు. పస్రా రామాలయంలో డింగరి రంగాచారి ఆధ్వర్యంలో గురు స్వాములు, కన్నె స్వాములు అందరూ ఇరుముడులు కట్టుకొని పస్రా రహదారుల వెంట ఆంజనేయస్వామి నామస్మరణ భజనలు చేసుకుంటు వారి ప్రయాణం పుణ్యక్షేత్రాలైన కొండగట్టు, భద్రాచలం పుణ్యక్షేత్రాలకు మాల విరమణ చేయడానికి ప్రయాణం చేశారు. ఆంజనేయస్వామి జయంతి రోజునే హనుమాన్ భక్తులు మాల విరమణ చేయాలని అన్ని గ్రామాల్లో హనుమాన్ మాలధారణ భక్తులు ఇరుముడులు కట్టుకొని బయలు దేరుతుంటే రహదారులన్ని కాషాయం రంగుతో కళకళలాడాయి.

## తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలకు తరలిరావాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** నేడు హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి ములుగు జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారులంతా హైదరాబాద్‌కు తరలి రావాలని తెలంగాణ జెఏసి ములుగు జిల్లా చైర్మన్ చాప దొర ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో చాప బాబు దొర మాట్లాడుతూ తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలు ఐక్యమై పోరాటం చేసి సాధించిన స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరిన సమయంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దవాబ్ది ఉత్సవాలు, ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు హైదరాబాద్‌లోని ఫెరేడ్ మైధానంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఉద్యమకారులు అందరూ తరలిరావాలని చాప బాబు అన్నారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రతి ఒక్కరు దైవ భక్తి కలిగి ఉండి, ప్రతి నిత్యం దైవారాధన చేయాలని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి అన్నారు. మండల పరిధిలోని మల్లంపేటలో శనివారం హరి హర క్షేత్రం ద్వితీయ వార్షికోత్సవం నిర్వహించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు సహకారంతో వార్షికోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. వేకువ జామున నుండి ఆలయ అర్చకులు మడుపత్తి ప్రభు లింగం శివప్రసాద్ శాస్త్ర యోగేశ్వర స్వామి వికాస్ స్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించగా, భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. చాకరిమెట్ల ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ ఫౌండర్ ఛైర్మన్ ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని పూలతో ఘనంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ సార శ్రీనివాస్, పూజారులు దేవదత్తుశర్మ, దేవీశర్మ, ప్రభురాజశర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాముకాటుతో చికిత్స పొందుతూ మహిళ మృతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన భూనాద్రి లక్ష్మి (40) అనే మహిళ పాము కాటుతో చికిత్సపొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి భర్త భూనాద్రి వెంకటస్వామి వంగర పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు ఈనెల 30 రాత్రి ఇంట్లో ఉక్కబోతగా ఉండటంతో వెంకటయ్య, భార్య లక్ష్మి, కూతురు పూజిత బయట గద్దెలపై పడుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాతా లక్ష్మి ఎడమ చెవు కింద ఎదో కుట్టిందిన నిద్రలేచి అరిచింది. ఆమె అరుపులకు చుట్టు పక్కల వారు వచ్చి చూడగా కొంత దూరంలో నాగుపాము కనిపించింది. చికిత్స నిమిత్తం లక్ష్మిని మండలం లోని ములుకనూరు గల ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అపస్మారక స్థితిలోకి చేర డంతో వైద్యులు మెరుగైన వైద్యం కోసం వరంగల్ వెళ్లమని చెప్పారు. అక్కడ నుండి వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు రిజర్వాయర్లో పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన సంగి కొమురయ్య (55) ప్రమాదవశాత్తు ఆ గ్రామంలోని రిజర్వాయర్లో పడి మృతి చెందడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం కొమరయ్య బంధువుల ఇంటికి వెళ్తున్నానని చెప్పి శనివారం ఉదయం వరకు సైతం కనపడకుండా పోవడంతో చుట్టుపక్కల వెతికినా జాడ దొరకలేదు. కాగా రిజర్వాయర్ వద్దకు వెళ్లిన గ్రామస్థులు ఏదో గుర్తు తెలియని వ్యక్తి శవం కనిపించింది. ఈ సమాచారాన్ని వారు పోలీసులకు తెలియజేయడంతో వెంటనే అట్టి గుర్తు తెలియని శవాన్ని బయటకు తీయడంతో గ్రామానికి చెందిన కొమురయ్యగా గుర్తించారు. మృతునికి ఐదుగురు ఆడపిల్లలు కలరని, భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి యాదవ్ తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినులు



**ప్రజాపక్షం/జనగామటౌన్:** మండలంలోని చౌడారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు నెతావత్ వైశాలి, బాదావత్ కళ్యాణిలు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ స్కీమ్‌లో ఎంపికైన వారికి సంవత్సరానికి రూ.12వేలు 4 సంవత్సరాల వరకు రావడం జరుగుతుంది.

### గిరిజన విద్యార్థినులకు

# విద్య అందని ద్రాక్షేనా?

### ఎర్రబెల్లికి గ్రామానికి బస్‌సౌకర్యం కల్పించండి
### మహాప్రభో గిరిజన విద్యార్థినుల వేడుకోలు



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి ఎన్నో ఏండ్లుగా బస్‌సౌకర్యంలేక ఉన్నత చదువులకు దూరమౌతున్నామని ఎర్రబెల్లి గ్రామంలోని గిరిజన విద్యార్థినిలు శనివారం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో నిరసన తెలిపారు ఈసందర్భంగా గ్రామానికి చెందిన హాసిని,సిరి,శ్రీజ,అఖిల మాట్లాడుతూ కనీసం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినాకనైనా బస్ సౌకర్యం కల్పిస్తారని ఎంతో ఆశగా ఎదురుచూశామని మాఆశలు అడిఆశలు అయ్యాయని మాగిరిజన విద్యార్థినులు కొంతమంది ఉన్నత చదుదువులు చదువలేక మధ్యలోనే చదువులు మానిన వారు ఎందరో ఉన్నారని ఎన్నోమార్లు మాఊరిపెద్దలు,గ్రామస్తులు యువకులు అధికారులకు ప్రజాప్రతినిధులకు మాఇబ్బందల గూర్చి మొరపెట్టకున్నా ఈనాటి వరకు మాబాధలు పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని మాగిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షేనా?మాబాధలు ఎవ్వరైనా పట్టించుకోండి మహాప్రభోనని అధికారులకు,ప్రజాప్రతినిధులకు మొరపెట్టకుంటున్నామని చిన్నారులు ఆవేధనతో ముక్తకంఠంతో తెలిపారు కార్యక్రమంలో హాసిని, సిరి, శ్రీజ, శ్రావ్య, జశ్వంత్, వైష్ణవి, పూజిత, విగ్నేష్, యశ్వంత్, అభిరాం, ఇత్విక తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్ తయారీదారులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు




**ప్రజాపక్షం/వేలేరు:** హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలో గతకొంకాలంగా గుట్టుచప్పుడుకాకుండా నకిలీ సర్టికెట్‌లను తయారీ చేస్తూ తనసంతకాన్ని ఫోర్జరీ చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్‌లకు పాల్పడిన గొట్టెముక్కుల సరోజ భర్త ఐలయ్య,బ్లాక్ నెం,2108 కొత్తగూడెం,ఇట్టబోయిన వీరయ్య తండ్రి నర్సయ్య గ్రామం వేలేరు అనువారు రిజిస్ట్రేషన్ నెం,65/2023. తేది 31.09.2023 రోజున నాకు సంబందించిన ఎలాంటి అనుమతులు లేకుండా దొంగ సంతకం ఫోర్జరీతో గ్రామపంచాయితీ రౌండ్ సీల్ తోపాలు గ్రామకార్యదర్శి స్టాంప్ ముద్రను తయారు చేసి అనుమతి పత్రం తయారు చేసి దానిద్వారా రిలీజ్‌డీడ్ నెం,551/2024 నాడు సబ్‌రిజిస్ట్రార్ భీమదేవరపల్లి యందు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అలాగే బిల్ల లక్ష్మి భర్త భిక్షపతి,గ్రామం వేలేరు,బిల్ల రవళి తండ్రి భిక్షపతి గ్రామం వేలేరుకు చెందిన వారు నేను అనుమతి పత్రం ఇచ్చినట్టుగా రిజిస్టర్ నెం, 09/2020,తేది 26.05.2020,రోజున తయారుచేసి దానిద్వారా భీమదేవరపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 1998/2024 ద్వారా గిఫ్ట్ డీడ్ ను చేయించుకున్నారు అని వేలేరు మండలకేంద్రానికి చెందిన గ్రామపంచాయితీ కార్యదర్శి జె రవికుమార్ నకిలీ ధ్రువపత్రాలను సేకరించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసును స్వీకరించిన ఎస్సై హరిత కేసు పూర్వపరాలు పరిశీలించి వీరివెనుక ఎంతటి గూడుపుఠాని దాగిఉన్నదో తెలుసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు .

## ఏకరూప దుస్తులను పరిశీలించిన: ఎపిడి బి: సరస్వతి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలోనీ 20242025 విద్యా సంవత్సరానికి విద్యార్థుల దుస్తుల కుట్టు మిషన్ ల సెంటర్ ను అడిషనల్ ఏపిడి బి.సరస్వతి శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పాఠశాల ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటరీ సందీప్ కుమార్ ఆదేశానుసారం మెదక్ జిల్లాలో నీ చేగుంట, హవేల్ ఘనపూర్, మెదక్, నార్సింగి, నిజాంపేట, రామాయంపేట, శంకరంపేట,( ఆర్) తూప్రాన్, వెల్దుర్తి, మండలాల విద్యార్థులకు దుస్తులను మహిళా సంఘాల చేత 800 మంది మహిళల చేత దుస్తులను కుట్టించడం జరుగుతుందన్నారు. జూన్ 8 వరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలన్నారు. 15979 మంది బాలురు, 15359 మంది బాలికలు, మొత్తం 31 338 ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్ ఎపిఎం రాములు, డిఎంజి నాగరాజు, సిసిలు సరూప, లక్ష్మి ,స్వామి, విజయలక్ష్మి, కిషన్, ఆపరేటర్ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంపై డీసీపీ విచారణ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పోచన్నపేట గ్రామంలో సర్వేనెంబర్ 422, 423ల లోని 26ఎకరాల ఎస్సీలకు చెందిన వారసత్వపు భూ వివాదంపై డీసీపీ సీతారాం, స్థానిక ఎస్ఐ కంకల సతీష్ కుమార్‌తో కలిసి క్షేత్ర స్థాయి విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపతి లక్ష్మి భూ వివాదంపై ఫిర్యాదు చేయగా ఇందులో ఎస్సీల వద్ద నుండి 6 ఎకరాలను బి సత్యనారాయణ కొనుగోలు చేశారన్నారు. ఇందులో భూ విక్రయ దారులు పొజిషన్‌లో ఉన్న 20 మంది రైతులు విచారణకు హాజరయ్యారని, జరిగిన భూ వివాదంపై ఇంతకు ముందు అమ్ముకున్న క్రయవిక్రయాలపై క్షేత్రస్థాయిలో పొజిషన్‌లో ఉన్న వారిని చుట్టుపక్కల రైతులను ఒక్కొక్కరిని పిలిచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఈ సమస్యను మూడురోజులలో పరిష్కరింపచేస్తామని అంతవరకు ఎవరి పొజిషన్ డిస్టబెన్స్ చేయకుండా వివాదాలకు దారి తీయకుండా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కంకల సతీష్‌కుమార్, పోలీస్ సిబ్బంది జమాలోద్దీన్, అనిల్ కుమార్, రైతులు సీపతి నారాయణ, సీపతి ప్రభాకర్, సీపతి నరసింహులు, మల్లయ్య, రమేష్, జంజాల యాదయ్య, సీపతి సౌందర్య, రేణుక, జంజాల వెంకటయ్య, సీపతి సుధాకర్, పలువురు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

(మొదటిపేజీ తరువాయి)

దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని ఐబి రోడ్ లో గడ్డం మేరీ కృష్ణ దంపతుల కూతురి ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఎమ్మెల్యే గండ్ర సత్తన్న ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, ఎంపిటిసిలు మోటపోతుల శివశంకర్ గౌడ్, కాలియా సాగర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మండల నాయకులు యూత్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని పలు గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని అంగడి బైరాగి ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద గ్రామ ఆలయాల అభివృద్ధి కమిటి, గ్రామ పురోహితులు ఎల్లంబట్ల శశిధర్ శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు మన్య సూక్త పారాయణ క్రమంగా ఆంజనేయ స్వామి అభిషేకం, చందనోత్సవం, నాగవల్లి, పత్రి పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వడ్డేగూడెం ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించి పెరుమాండ్ల హనమంతుని దర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయలాల కమిటి అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులు అన్నెబోయిన బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కన్న సోమశేఖర్, జ్యోతి యాకయ్య, కోశాధికారులు అంచూరి యుగేందర్, దాంశెట్టి సోమన్న, శ్రవణ్‌కుమార్, చిన్నమురళి, సింగారపు రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి బైరి రవి, కృష్ణ, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వడ్డేగూడెంలో...

హనుమాన్ జయంతి పురస్కరించుకుని వడ్డేగూడెం గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో ప్రముఖ వ్యాపార వేత్త బజ్జూరి మణికాంత్ ఆర్థిక సహాయం చేయడంతో వేయి మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, అనిల్, రవి, రమేష్, హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

### పాలకుర్తిలో



**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో స్వయంభు పాటిమీటి ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణ మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, లక్ష్మన్న, అనిల్‌కుమార్, నాగరాజు, సంతోష్, పాటిమీది ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు గంగు రఘుశర్మ, పాల్గొన్నారు.

### కాళేశ్వరంలో



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ వ్యవస్థాపక పూజారి మాడుగుల బాపుశర్మ ఆధ్వర్యంలో హనుమత్ యాగం నిర్వహించారు. హనుమాన్ మాలా ధారణ స్వాములు సుమారు వేయి మంది కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం వద్ద తెల్లవారుజామున ఆలయ పూజారి బాపుశర్మ సమక్షంలో హనుమాన్ దీక్షలు విరమణ గావించారు. అనుబంధ ఆలయంలో ప్రత్యేక పూజలు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి అనుబంధ ఆలయమైన కట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారికి సింధూరం, తమలపాకులు అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ప్రయివేటు కార్పోరేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని,బుక్స్ యూనిఫామ్స్ విక్రయిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు ఆధ్వర్యంలో మండ లకేంద్రంలోని జజిల్లా పరిషత కార్యల యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు విద్యాస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావా లని అనుమతులు లేండా నడుస్తున్న ప్రయి వేటు విద్యాసంస్థలను తక్షణమే మూసివేయా లని డిమాండ్ చేసారు అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండలాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రయివేటు విద్యాసంస్థల్లో వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ,బుక్స్,యూని ఫామ్స్,బస్సుల ఫీజు రూపంలో అదనంగా వసూలు చేస్తున్న పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.విద్యార్థులను పాఠశాలలో చేర్పుకునే ముందు ఏలాంటి షరతులు లేవని మాయమాటలు చెప్పి అనేక రకాల ఫీజులతో ఇబ్బందులు పెడు తున్నారని ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని లేని ఎడల ప్రయి వేటు విద్యా సంస్థలను మూసివేసే విధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వినతి పత్రంలో కోరి నట్లు వెల్లడించారు.

## వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తాకి ఒకరి మృతి



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాళేశ్వరం పోలీసు స్టేషన్ పరిధిలోని మద్దులపల్లి శివారు అటవీప్రాంతంలో శని వారం వన్యప్రాణుల వేటకు అమర్చిన విద్యుత్ తీగలు తాకి ఒకరు దుర్మరణం పాలయ్యాడు. స్థానికుల కథనం ప్రకారం మంచిర్యాల జిల్లా కోటపెల్లి మండలంలోని బోరంపెల్లి గ్రామానికి చెందిన దుర్గం ప్రవీణ్ అనే వ్యక్తి స్వంత గ్రామం నుండి అమ్మమ్మ ఊరైన మద్దులపల్లికి నడక దారిలో వస్తుండగా మార్గ మధ్యంలోని అటవీప్రాంతంలో వన్యప్రాణుల వేట కోసం గుర్తు తెలియని వ్యక్తులు అమర్చిన విద్యుత్ తీగ లకు తాకి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మహాదేవ పూర్ ఆసుపత్రికి తరలించారు. కాళేశ్వరం ఎస్ఐ భవానీ సేన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మికుడికి సహాయం ఏఐటియూసి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఇటీవల పనికి వెళ్లి పనిముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా ప్రమాదానికి గురై కాలు చేతులు కోల్పోయిన కార్మికుడు తోట వెంకటాద్రికి హౌస్ పెంటింగ్ వర్కర్స్ యూనియన్ ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోడ రవి, కార్యదర్శి గులగట్టు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భామండ్లశేఖర్, గౌరవాధ్యక్షులు మంద శంకర్, ముఖ్య సలహాదారులు మారగాని రవి, బానోతు మున్న, ఎస్.కె మహిమూద్, బానోతు బాబు, సురేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో సిరస్థాయిగా జడ మల్లయ్య

**ప్రజాపక్షం/గార్ల :** పీడిత తాడిత ప్రజల కోసం ఆహర్నిషలు పనిచేసి సమతా మమతల రాజ్యం కోసం పోరు చేసిన గొప్ప నాయకుడు జడ మల్లయ్య అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. గోపాలపురం గ్రామంలో శుక్రవారం రాత్రి గట్టు శంకర్ గణేష్ ల అధ్యక్షతన నిర్వహించిన జడ మల్లయ్య వర్ధంతి సభలో గౌని ఐలయ్య మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థను మార్చడం ప్రజా పోరాటాల తోనే సాధ్యం అవుతువదని మార్క్సిజం,లెని నిజం మావో ఆలోచ నలు,అడుగు జాడల్లో మల్లయ్య నడిచాడని అన్నారు. గ్రామంలో మహా ప్రదర్శన నిర్వహించి, మల్లయ్య స్థూపం వద్ద జెండా ఆవిష్కరించి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు, ఈ సభలో జడ సత్యనారాయణ,సక్కు ,వీరభద్రం ,మాన్య ,గోళ్ళ వెంకన్న ,బజార్ ,వై కొండల్ రావు, చింతల గురువయ్య ,జడ శ్రీను ,వెంకట నర్సయ్య ,వై ఉపెందర్ ,రుక్మారావు ,లక్ష్మి బాయి, సుశీల, సునీత పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం రోజున స్థానిక ఎంపీడీవో అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు చేస్తున్న పనులు పకడ్బందీగా నిర్వహించాలని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మండల నోడల్ ఆఫీసర్ యాదగిరి హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల మండలం మొత్తంలో 19 పాఠశాలలలో నీళ్ల సంపులు లెట్రిన్ బాత్రూంలో ఫ్యాన్లు నల్లాల కలెక్షన్స్ పనులు జరుగుతున్నాయని ఈ పనులు ఈనెల ఐదో తారీకు వరకు అన్ని పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీలు బాధ్యతగా పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు నిధుల కొరత లేదని ఆయన అన్నారు. అదేవిధంగా ఈనెల 3 తేదీ నుండి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించి బడిడు పిల్లలను 4 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయసు గల పిల్లలను బడిలో చేర్పించే విధంగా అమ్మ ఆదర్శ కమిటీలు పూర్తిస్థాయిలో పనిచేయాలని తెలిపారు. బడిబాట కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమీక్షలో పాల్గొనే విధంగా సమావేశాలు సమీక్షలు ఏర్పాటు చేసి పిల్లలను బడిలో చేర్పించే విధంగా ప్రయత్నాలు జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్ ఏపీఎం రాములు, ఆయా గ్రామాల కార్యదర్శులు సీసీ స్వరూప, ఆయా గ్రామాల వివోలు పాల్గొన్నారు.

## పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/బెజ్జంకి:** పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పోతారం గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదిలాబాద్ జిల్లాకు చెందిన దశరథ్ (40) అతని భార్య ముగ్గురు పిల్లలతో కలిసి ఉపాధి కోసం మూడు సంవత్సరాల క్రితం పోతారం గ్రామ శివారులోని గోపాల్ రెడ్డి కోళ్ల ఫాంలో పని చేయుటకు వచ్చారు.దశరథ్‌కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో మే 30న ఆసుపత్రికి వెళ్ళి వచ్చిన అనంతరం భార్యను చికెన్ వండమని అనడంతో డాక్టర్ వద్దన్నదని తెలపడంతో భార్యతో గొడవపడి గుర్తు తెలియని పురుగుల మందు సేవించాడు గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడి భార్య సంగోలి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి...



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహ స్టాండుకు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. సిద్దిపేట వన్‌టౌన్ సిఐ లక్ష్మి బాబు తెలిపిన వివరాల ప్రకారం బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన కాటా కాస్పరాజ్(58)15 సంవత్సరాలుగా తన కుటుంబానికి దూరంగా ఉంటూ సిద్దిపేట పట్టణంలో కూలీ పని చేసుకుంటూ ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు.కాగా శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో పాత బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహ స్టాండుకు ఉరి వేసుకొని చనిపోయాడని అన్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని,కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మి బాబు తెలిపారు.

## మట్టి మాఫియాపై చర్యలేవి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని ఖిలాషాపురం, అశ్వరావుపల్లి గ్రామశివార్లలో గల గుట్టపై నుండి ఇటాచిల సహాయంతో టిప్పర్లలో మట్టి, మొరం అక్రమంగా ప్రైవేట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న కూడా అధికారులెవరు మట్టి మాఫియా పట్ల అధికారులు ఉదాసీన వైఖరి లవలంబిస్తుండడం పట్ల ప్రజలు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కరోజు మట్టుకు మండల కేంద్రం వైపు రాని మట్టి టిప్పర్లు మళ్లీ శనివారం మధ్యాహ్నం మొరం లోడుతో రెండు టిప్పర్లు వెళ్తూ ఉండడంతో మట్టి మాఫియా దారులకు మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల హస్తం ఏమైనా ఉందా అనే అనుమానాలు కూడా మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మట్టి అక్రమ రవాణాపై ఇప్పటికే ఇంటలిజెన్స్‌వర్గాలు రంగంలోకి దిగిగత రెండు రోజులుగా దీనిపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. మండలంలో ఎవరెవరు మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. వారి వివరాలు ఏంటి, ఇందులో ఎవరెవరు అధికారుల పాత్ర ఎంత ఒది, మట్టి మాఫియాకు సహకరిస్తున్న వాళ్లు ఎవరు, దీని వెనుక ఎంత మంది ఉన్నారనే కోణంలో ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుని మన సహజ సంపద మట్టి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కాకతీయ కళాతోరణం రాచరికం కాదు రాజసం



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** తెలంగాణ రాజముద్ర నుండి కాకతీయ కళాతోరణాన్ని తొలగించిన విషయాన్ని ప్రభుత్వం మరో సారి పునరాలోచన చేయాలని, కాకతీయ కళాతోరణం రాచరికానికి గుర్తు కాదని మన తెలంగాణ బిడ్డల రాజసానికి గుర్తు అని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయ రాజుల వైభవం తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రపంచంలోనే పటిష్టమైన రాజ్యం కాకతీయ సామ్రాజ్యమన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన కాకతీయుల తోరణాన్ని రాజముద్ర నుండి తొలగించడం మరోసారి పునరాలోచన చేయాలని దీనిపై మేధావుల సలహా తీసుకోవాలని, విస్తృత చర్చ జరిగిన తర్వాతనే కాకతీయ కళాతోరణాన్ని రాజముద్ర నుండి తొలగించాలని ప్రభుత్వానికి చంద్రయ్య విజ్ఞప్తి చేశారు.

## పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫాం పనులు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థుల ఏక రూప దుస్తులు సంబంధిత పాఠశాలలకు చేర్చాలని డిఆర్డిఒ పిడి జయదేవ్ సూచించారు. శనివారం మండలంలోని తిగుల్, పలుగుగడ్డ, మాందాపూర్ గ్రామాలలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యార్థుల ఏక రూప దుస్తుల కుట్టు పనులను, చాట్లపల్లిలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులు అందించాడానికి కుట్టే పనులను మహిళ సంఘాలకు అప్పగించడం జరిగిందన్నారు. పాఠశాలలు ప్రారంభం నాటికి పనులు పూర్తి చేసి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరి, ఎంపిఒ శ్రీనివాస్వర్మ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ



**ప్రజాపక్షం/రేగోడు:** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం రేగోడు గోళ్లేశ్వర వీర హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు హోమం నిర్వహించామని పూజారి మహేష్ స్వామి తెలిపారు. అనంతరం రేగోడు బసవేశ్వర చౌక్ నుండి గ్రామ పురవీధులలో జై హనుమాన్ నినాదాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి రైస్‌మిల్లులో అగ్ని ప్రమాదం...



**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తా సమీపంలోని రాజరాజేశ్వరి రైస్‌మిల్లులో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రైస్‌మిల్లులోని గదిలో ఉన్న గోనె సంచులకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో పెద్ద ఎత్తున పొగతో మంటలు వ్యాపించాయి. అది గమనించిన స్థానికులు, రైస్‌మిల్ సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నించడంతోపాటు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పినారు. ఈ సందర్భంగా రైస్‌మిల్ యాజమాని అగ్ని ప్రమాదంతో 3లక్షల రూపాయల నష్టం వాటిల్లినదని తెలిపారు.